RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 6
సంపుటి : 4, సంచిక : 46 | జనవరి 23, 2026 | వెల : రూ.3-00



సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

4లో..

# కవితక్కకు.. కలిసొచ్చేనా?!



- కొత్త పార్టీ కోసం 'పీకే'తో రహస్య మంతనాలు
- హైదరాబాద్ లో ఇటీవల ఐదు రోజులు భేటీ
- తెలంగాణ గడ్డపై ప్రశాంత్ కిషోర్ వ్యూహం ఫలించేనా?
- మూడు బలమైన పార్టీల నడుమ సాధ్యమయ్యేనా?
- 2029 లక్ష్యంగా కేసీఆర్ తనయ అడుగులు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పై పెంచిన మాటల దాడి
- ఏదో ఒకరోజు అధికారంలోకి వస్తామంటూ ధీమా

**వేద న్యూస్, పొలిటికల్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరమైన మలుపు తిరుగుతున్నా యి. దశాబ్ద కాలం పాటు బీఆర్ఎస్‌లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న కేసీఆర్ తనయ, జాగృతి అధ్యక్షురాలు కవిత, సొంత గూడును వీడి తన రాజకీయ అస్తిత్వాన్ని చాటుకునేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇటీవల శాసనమండలిలో భావోద్వేగపూరిత ప్రసంగం చేసి, తన సభ్యత్వానికి రాజీనామా చేసిన కవిత, ఇప్పుడు కొత్త రాజకీయ వేదికను సిద్ధం చేస్తున్నట్లు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే ఆమె కింగ్ మేకర్ ప్రశాంత్ కిషోర్ తో తన రాజకీయ పార్టీ స్థాపన, ఎలా ముందుకు తీసుకెళ్లాలి అనే విషయమై చర్చించినట్లు వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీ వంటి జాతీయ శక్తులు, తన తండ్రి నిర్మించిన బలమైన బీఆర్ఎస్ మధ్య కవితక్క వేస్తున్న ఈ వ్యూహాత్మక అడుగులు రాష్ట్ర రాజకీయాల్లో ఎటువంటి ప్రకంపనలు సృష్టించబోతున్నాయి? చాణక్యుడి మంత్రాంగం ఆమెను పీఠం ఎక్కించగలదా? లేక బీహార్ తరహా చతికిల పడేయనుందా అనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

**- 'పీకే'తో మంతనాలు?!**

దేశవ్యాప్తంగా ఎందరినో కింగ్ మేకర్‌గా నిలబెట్టిన ప్రముఖ రాజకీయ వ్యూహకర్త, ఐప్యాక్ అధినేత ప్రశాంత్ కిషోర్ (పీకే) తో కవిత జతకట్టినట్లు వస్తున్న వార్తలు ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో ఐదు రోజుల పాటు ప్రశాంత్ కిషోర్, ఆయన బృందంతో కవిత రహస్యంగా చర్చలు జరిపినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా ఎందరినో కింగ్ మేకర్‌గా నిలబెట్టిన పీకే వ్యూహాలను కవిత తన కొత్త పార్టీ కోసం ఉపయోగించుకోబోతున్నట్లు వార్తలు సైతం వచ్చాయి. యువత, నిరుద్యోగులు, యువత, తెలంగాణ ఉద్యమకారులే ఈ పార్టీకి ప్రధాన అజెండా అని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. భారత రాజకీయాల్లో ప్రశాంత్ కిషోర్ అంటే ఒక బ్రాండ్. పడిపోతున్న పార్టీలను పీఠం ఎక్కించిన ఘనత ఆయనది. పదేళ్ల పాటు దేశంలోని టాప్ పార్టీలకు వ్యూహకర్తగా పనిచేసి 90% సక్సెస్ రేటు సాధించిన పీకే, 2025లో తన సొంత పార్టీ 'జన్ సూరాజ్'తో మాత్రం బీహార్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది.

**- మూడు శక్తుల నడుమ..**

తెలంగాణలో ఇప్పటికే కాంగ్రెస్ బలమైన శక్తిగా ఉంది. వచ్చే ఎన్నికల నాటికి బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ఢిల్లీ పెద్దలు వ్యూహాలు రచిస్తున్నారు. మరోవైపు సుదీర్ఘ అనుభవం ఉన్న తన తండ్రి కేసీఆర్ నిర్మించిన సౌధం బీఆర్ఎస్ ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కవిత ఏర్పాటు చేయబోయే కొత్త పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే, పీకే వ్యూహరచన, కవితకున్న సామాజిక సంబంధాలు తోడైతే ఈ పార్టీ ఒక బలమైన ప్రత్యామ్నాయంగా అవతరించే అవకాశం ఉందని కొందరు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**- అన్నపై కవిత ఫైర్!**

తన రాజకీయ ఎదుగుదలకు సొంత పార్టీలోనే అడ్డంకులు సృష్టించారని భావిస్తున్న కవిత, గతంలో బీఆర్ఎస్ పార్టీ పెద్దలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు కేటీఆర్‌ను నేరుగా లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా సికింద్రాబాద్ జిల్లా అంశంపై ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచాయి. గత పదేళ్లలో సికింద్రాబాద్‌ను జిల్లా చేయాలని అడిగిన వారిని అణిచివేశారని, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు రాగానే మళ్లీ జిల్లా కావాలంటూ కేటీఆర్ డ్రామాలు చేస్తున్నాడని సొంత అన్నపై ఫైర్ అయ్యారు.

**- అధికారంలోకి వస్తామంటూ ధీమా**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత తన విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టారు. మున్సిపల్ ఎన్నికలు వస్తుండటంతో గుంపు మేస్త్రీ మళ్లీ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరమీదకు తెస్తున్నారని విమర్శించారు. ఏదో ఒకరోజు తన పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని ఆమె ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వివిధ పార్టీల్లోని అసంతృప్త సీనియర్లు, ఉద్యమ నేపథ్యం ఉన్న నాయకులు కవితతో టచ్‌లోకి వెళ్లినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

## వేద న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వేద న్యూస్, వరంగల్:**

వేద న్యూస్ తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్‌ను శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే నాయిని, డీసీసీ ప్రెసిడెంట్ మరియు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, డా. కూరపాటి రమేష్ - రాధిక దంపతుల ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం నిజమైన, నిష్పక్షపాతమైన వార్తలను అందిస్తూ వేద న్యూస్ దినపత్రిక విశ్వసనీయతను సంపాదించిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వేద న్యూస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ కేసు తీర్పు వాయిదా

- ఫిబ్రవరి 5న తుది తీర్పు ప్రకటించనున్న హైకోర్టు
- సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీళ్లపై నిర్ణయం పెండింగ్

3లో..

## కాంగ్రెస్ ది నోటీసుల డ్రామా

- బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే దమ్ములేదు - ప్రజల దృష్టి మళ్లించేందుకే సిట్ నోటీసులు
- ఇది రాజకీయ కక్ష సాధింపులో భాగమే.. - బీఆర్ఎస్ నేత హరీష్ రావు



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే ధైర్యం లేకనే సీఎం రేవంత్ రెడ్డి నోటీసుల డ్రామాకు తెరలేపారని బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. పాలనా వైఫల్యం, కాంగ్రెస్ పార్టీ వరుస స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సిట్ నోటీసులను ఆయుధంగా మార్చుకున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది బొగ్గు స్కాం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడంతో అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని హరీష్ రావు ఆరోపించారు. ఈ రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే నిన్న తనకు, నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారని తెలిపారు. ప్రతీకారం అనేది బలహీనుల ఆయుధమని, దమ్మున్న నాయకుడి ఆయుధం ఎప్పుడూ ప్రజా పోరాటమేనని వ్యాఖ్యానించారు. పోలీసులను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగించడం బలహీనతకు నిద

మిగతా 3వ పేజీలో..

## బీసీ సీఎం అయ్యే రోజు తప్పక వస్తుంది

- ప్రజా ప్రభుత్వంలో వారికి పూర్తి న్యాయం చేస్తున్నాం
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం
- దేవుళ్ల పేరుతో రాజకీయాలు సరికాదు
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీసీ నేత ముఖ్యమంత్రి అయ్యే సమయం తప్పక

మిగతా 3వ పేజీలో..



## వేద న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో గురువారం వేద న్యూస్ దినపత్రిక-2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఎస్ఐ అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా వ్యవహరిస్తూ 'వేద న్యూస్' ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తోందని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలపై పోరాడుతూ, వాటి పరిష్కారానికి కృషి చేసి ముందువరుసలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేద న్యూస్ జిల్లా స్టాఫర్ పైడి రాజు, గుండ రవీందర్, నిజం రిపోర్టర్ కాసుపాక కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

శుక్రవారం జనవరి 23, 2026

# 'ఇందిరమ్మ' లబ్ధిదారులకు ఇసుక కూపన్లు ఇవ్వాలి

**– సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి సాంబయ్య**



**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు తక్షణమే ఇసుక కూపన్లు మంజూరు చేయాలని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో అనేక చోట్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వివిధ దశల్లో కొనసాగుతున్నప్పటికీ, గత రెండు నెలలుగా ఇసుక రవాణా కూపన్లు అందకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంటి పనుల కోసం ఇతరుల ద్వారా ఇసుక తెప్పించుకోవాలనుకున్నప్పుడు రెవెన్యూ, పోలీసు శాఖల అనుమతులు లేక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నార ని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో సాహసం చేసి ఇసుక తెప్పించుకున్నపుడు పోలీసులు వాహనాలను సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి వల్ల పేదల ఇళ్ల నిర్మాణం పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని అన్నారు. కాబట్టి మండల ప్రజా పరిషత్ అధికారులు వెంటనే స్పందించి, లబ్ధిదారులందరికీ ఇసుక కూపన్లు తక్షణమే అందించాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.

# డ్రైనేజీ సమస్యకు సత్వర పరిష్కారం

**– చొరవ చూపిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి**
**– హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**వేద న్యూస్, కారేపల్లి:**

గ్రామస్తుల చిరకాల వాంఛ అయిన సైడ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం దిశగా కీలక అడుగులు పడాయి. కారేపల్లి మండల పరిధిలోని బొక్కలతండా గ్రామంలో గత రెండేళ్లుగా సర్పంచ్ లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన నూతన సర్పంచ్ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి రమేష్ తక్షణమే స్పందించి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. క్షేత్రస్థాయిలో గ్రామాన్ని పరిశీలించి, నీరు నిలిచిపోతున్న ప్రాంతాలు, మురుగు నీరు రోడ్లపైకి రావడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను స్వయంగా గమనించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. డ్రైనేజీ మార్గాలను శుభ్రం చేసి, నిలిచిపోయిన నీరు సాఫీగా వెళ్లేలా ఏర్పాట్లు చేయడంతో గ్రామంలో ప్రస్తుతం ఉపశమనం లభించింది. దీంతో దుర్వాసన, దోమల బెడద నుంచి ప్రజలు ఊరట పొందుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలికంగా సమస్యను పరిష్కరించామని, రానున్న రోజుల్లో ఈ సమస్య మళ్లీ తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన పక్కా డ్రైనేజీ వ్యవస్థను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. సమస్యను గుర్తించిన వెంటనే స్పందించి పరిష్కారం చూపిన సర్పంచ్ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి రమేష్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# మేడారం పరిరక్షణే ధ్యేయం




**– 22 భాషల భారీ బ్యానర్‌తో వినూత్న అవగాహన ర్యాలీ**
**– ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్**

**వేద న్యూస్, హనుమకొండ:**

మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించి అటవీ సంపదను పరిరక్షించాలనే లక్ష్యంతో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ ఎదుట గురువారం వినూత్న అవగాహన ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగం గుర్తించిన 22 భాషల్లో రూపొందించిన భారీ క్లాత్ బ్యానర్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'ప్లాస్టిక్ రహిత మేడారం' సందేశంతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పాల్గొని, మేడారం వంటి పవిత్ర ప్రాంతాల్లో ప్రజల సహకారంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే మేడారం జాతరను పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా నిర్వహించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. భక్తులు ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు అడవిలో వదిలివేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్. భద్ర, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. కోట్లాది భక్తుల రాకతో భారీగా ప్లాస్టిక్ వ్యర్థాలు చేరే ప్రమాదం ఉందని, అడవిని కాపాడటం అందరి బాధ్యత అని అన్నారు. ఈ ర్యాలీలో కాకతీయ పాఠశాల విద్యార్థులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పిట్టల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**– డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్**

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

జక్కులొద్దీ మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో గురువారం మైనార్టీ గురుకుల క్యాలెండర్‌ను వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ రెసిడెన్షియల్ (టీఎంఆర్ఐఎస్) చైర్మన్ ఫైమ్ ఖురేషిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 202627 విద్యా సంవత్సరంలో మైనార్టీ విద్యార్థులు అధిక సంఖ్యలో మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలని ఆయన కోరారు. గురుకులాలలో నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థుల మానసిక వికాసానికి అనుగుణంగా పాఠశాలలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉచిత వసతి, భోజన సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలను మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తమకు తెలిసిన విద్యార్థులను కూడా గురుకులాల్లో చేర్చేలా ప్రోత్సహించాలని మహమ్మద్ ఆయుబ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కమలుద్దీన్, కాంగ్రెస్ నాయకులు ఆరేళ్ల రవి, అయితే క్రాంతి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని మండల విద్య వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. బహుమతుల ప్రదాన కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచుతూ, తల్లిదండ్రులు వారికి మరింత ఉత్సాహం నింపాలని సూచించారు. విద్య ద్వారా వారు జీవితంలో ముందుకు సాగేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణరెడ్డి, మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, సర్పంచ్ నల్లమోహన్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నాయకులు మెరుపుల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



# ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించండి

**– బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**

**వేద న్యూస్, బోయినిపల్లి:**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల పరిధిలోని నీలోజిపల్లి, కొదురుపాక, మానువాడ, వరదవెల్లి గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ముంపు సమస్యల పరిష్కారానికి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. బోయినిపల్లి బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ నాయకత్వంలో కలెక్టర్ గరిమా అగర్వాల్‌ను కలిసి, వరదల కారణంగా గ్రామాల్లో ఏర్పడుతున్న సమస్యలు, పంట నష్టాలు, మౌలిక సదుపాయాల లోపాలపై వివరించారు. వెంటనే తగిన చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొండం శ్రీనివాస్ రెడ్డి, అన్నమల్ల మోహన్ బాబు, శరత్, సారంపల్లి రాజు, నర్సయ్య, మధుకర్, మహేశ్, సాయికుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 'జడల' కుటుంబానికి మాజీ ఎంపీ నామా పరామర్శ

**వేద న్యూస్, కారేపల్లి:**



ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యుడు నామా నాగేశ్వరరావు గురువారం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని జడల నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జడల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు సతీమణి, మాజీ ఎంపీటీసీ జడల వసంత, కుమారుడు జడల కళ్యాత్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మాజీ ఎంపీ వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణారెడ్డి మృతదేహానికి ఎంపీ వద్దిరాజు నివాళి

**– మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సైతం..**

**వేద న్యూస్, కారేపల్లి:**



ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి గుండెపోటుతో మృతి చెందడంతో, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణారెడ్డి స్వగ్రామమైన గాదెపాడుకు వారు వేరువేరుగా చేరుకొని నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, అజ్మీరా వీరన్న నాయక్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, యూత్ విభాగం నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో వైఎస్ జగన్ ఖమ్మం పర్యటన

**వేద న్యూస్, కారేపల్లి:**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫిబ్రవరి మొదటి వారంలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్లు సమాచారం. జగన్ రాక కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా కార్యకర్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గత డిసెంబర్ 21న జరిగిన కార్యక్రమాల సందర్భంగా కేసుల్లో ఇరుక్కొని జైలుకు వెళ్లి ఇటీవల విడుదలైన కార్యకర్తలను పరామర్శించేందుకే ఈ పర్యటన చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడిం చాయి. అక్రమ కేసులతో ఇబ్బందులు పడ్డ కార్యకర్తలకు భరోసా ఇవ్వడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యమని తెలుస్తోంది. రాబోయే ఖమ్మం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ పర్యటన పార్టీ శ్రేణు ల్లో కొత్త ఉత్సాహాన్ని నింపనుందని నాయకులు భావిస్తున్నారు. పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.

# ఒయాసిస్ పబ్లిక్ స్కూల్లో క్రీడా దినోత్సవం

**– ముఖ్య అతిథిగా హాజరైన సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి**

**వేద న్యూస్, వరంగల్:**




వరంగల్ నగరంలోని దేశాయిపేట రోడ్‌లో ఉన్న ఒయాసిస్ పబ్లిక్ స్కూల్లో గురువారం క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి హాజరై క్రీడా ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శరీరానికి మంచి వ్యాయామం కలిగించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, రక్తప్రసరణను పెంచి రోగ నిరోధక శక్తిని బలోపేతం చేస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతాయని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. సారంగపాణి మాట్లాడుతూ, వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ క్రీడా ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఒయాసిస్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జె.ఎస్. పరంజ్యోతి మాట్లాడుతూ, ఆటలు క్రమశిక్షణ, పట్టుదల, జట్టు భావాన్ని పెంపొందిస్తాయని, గెలుపుఓటమిని సమానంగా స్వీకరించే గుణం క్రీడల ద్వారానే నేర్చుకోవచ్చని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ క్రీడలు ఆకట్టుకున్నాయి. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




**వేద న్యూస్, వర్ధన్నపేట:**

వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్‌లు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ రవీందర్ రావు, అధికార ప్రతినిధి శేఖర్ రావు, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా ఒక సంస్థ ద్వారా ఇల్లు నిర్మించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. గత పాలకుల మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా ప్రజలందరికీ న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని పనిచేస్తున్నారని, గూడు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఆయుబ్ తెలిపారు.

# నేటి నుంచి శాహేదల్లా ఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాలు

**– సర్వ మత సమ్మేళనానికి ప్రతీకగా మూడు రోజుల వేడుకలు**

**వేద న్యూస్, టేక్మాల్:**




మానవులందరికీ దేవుడు ఒక్కడేనని చాటి చెప్పే సర్వ మత సమ్మేళనంగా ప్రసిద్ధిగాంచిన టేక్మాల్ శాహేదల్లా ఖాద్రి దర్గా 197వ ఉర్సు ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభమై 25వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ప్రతి సంవత్సరం శాబాన్ నెలలో సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ ఉర్సు ఉత్సవాలు కుల, మత భేదాలు లేకుండా అన్ని మతాల వారిని ఒక్కచోట చేర్చే ఆధ్యాత్మిక పర్వంగా నిలుస్తున్నాయి. హిందూ, ముస్లిం భక్తులు సమైక్యంగా ప్రార్థనలు చేయడం ఈ దర్గా ప్రత్యేకత. ఈ ఉత్సవాల్లో 23వ తేదీన గ్రంథం ఊరేగింపు, 24వ తేదీన హమ్ దావత్, ఖవ్వాలి, నాత్ మహఫిల్, ధార్మిక ప్రవచనాలు, 25వ తేదీన వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దర్గా పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హుసేన్ ఖాద్రి తెలిపారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గా ప్రాంగణం రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబైంది. కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాలు, విదేశాల నుంచి కూడా భక్తులు తరలిరానున్నారు. భక్తుల కోసం ఉచిత భోజనం, తాగునీరు, వసతి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉర్సు ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# గ్రూప్-1 మెయిన్స్ కేసు తీర్పు వాయిదా

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**



తెలంగాణ గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష ఫలితాలను రద్దు చేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై దాఖలైన అప్పీళ్లపై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. ఈ కేసులో తుది తీర్పును ఫిబ్రవరి 5న ప్రకటించనున్నట్లు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. తీర్పు కాపీ ఇంకా సిద్ధం కాలేదని పేర్కొంటూ ఈ వాయిదా నిర్ణయం తీసుకున్నట్లు కోర్టు తెలిపింది. గత డిసెంబర్ 31న వాదనలు ముగియడంతో తీర్పు రిజర్వ్ చేశారు. గ్రూప్–1 మెయిన్స్ మూల్యాంకనంలో లోపాలు ఉన్నాయని పేర్కొంటూ సింగిల్ బెంచ్ ఫలితాలను రద్దు చేయగా, టీజీపీఎస్సీతో పాటు ఎంపికైన అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో అప్పీళు దాఖలు చేశారు. డివిజన్ బెంచ్ సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించి, నియామక ప్రక్రియ కొనసాగించేందుకు అనుమతి ఇచ్చింది. అయితే ఈ నియామకాలు తుది తీర్పుకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో టీజీపీఎస్సీ 563 పోస్టులకు గాను 562 పోస్టుల ఎంపిక జాబితాను విడుదల చేసింది.

# కాంగ్రెస్ ది నోటీసుల డ్రామా

ర్యనమని, బీఆర్ఎస్ మాత్రం ప్రజల మధ్య నిటారుగా నిలబడి ప్రశ్నిస్తోందన్నారు. నోటీసులకు సమాధానం చెప్పేందుకు బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నారని, అయితే రేపు ప్రజా కోర్టులో సమాధానం చెప్పేందుకు రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎంత మంది బీఆర్ఎస్ నాయకులను విచారణ పేరుతో వేధించినా, ఆరు గ్యారెంటీలు, నాలుగు వందల ఇరవై హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్‌ను వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుంభకోణాలు, వాటాల పంచాయతీలను బట్టబయలు చేస్తూనే ఉంటామని హరీష్ రావు తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ నాయకులు సింహాల్లా గర్జిస్తూనే ఉంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# బీసీ సీఎం అయ్యే రోజు తప్పక వస్తుంది



వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు మరిన్ని అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అవకాశం ఉన్న ప్రతి చోట బీసీలకు పదవులు ఇస్తున్నట్లు తెలిపారు. కష్టపడి పనిచేస్తే ఎవరి వాటా వాళ్లకు దక్కుతుందని, దీనిని ఎవ్వరూ అడ్డుకోలేరని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ కార్యాచరణ కొనసాగుతోందన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ వ్యాఖ్యలపై స్పందిస్తూ, దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేయడం దేశానికి మంచిది కాదన్నారు. కులంమతం పేరుతో రాజకీయాలు చేస్తే యువత భవిష్యత్తు నాశనమవుతుందని విమర్శించారు. రాముడు, అంజనేయుడి పేర్లు చెప్పి ఓట్లు అడగడం సరికాదని, పార్లమెంట్ ఎన్నికల్లో తాను చేసిన అభివృద్ధిని చెప్పి ఓట్లు అడగాలని అర్వింద్‌కు హితవు పలికారు. దేవుళ్లను రాజకీయాలతో ముడిపెట్టవద్దని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు.

# ‘ఉపాధి’లో భాగంగా మొక్కల పెంపకం

**– పచ్చదనం, స్థిర అభివృద్ధి కోసమే.. సర్పంచ్**



**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన భారీ మొక్కల పెంపకం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ యం. రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిధిలో సుమారు 15వేల మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పచ్చదనం పెంపొందించడంతో పాటు స్థిరమైన అభివృద్ధిని సాధించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది అందరూ చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ కూనబోయిన వేణు, వార్డు సభ్యులు మామిడి సుశీల, చేరాల వంశీ, రాకం సుమన్, అంతటి శ్రీకాంత్, కూనబోయిన ఎల్లవ్వ, మాజీ వార్డు సభ్యులు గడ్డం రమాదేవి–రవీందర్, నాయకులు ఒగ్గు రమేష్, కొట్టె వెంకన్న, అవారు బాలయ్య, ఎర్రోజు రవితేజ, దయ్యాల మహేష్, యువజన సంఘాల నాయకులు గడ్డం మహేందర్, ఎర్రోజు సంతోష్, రాము, ఉపాధి హామీ కూలీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సకాలం వైద్య సేవలు అందించాలి

- సేవల నాణ్యత పెంచడంపై దృష్టి సారించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- తిప్పాపూర్ ప్రాంతీయ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**వేద న్యూస్, వేములవాడ:**



ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించే వైద్య సేవల్లో నాణ్యత పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించి, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గురువారం వేములవాడ పట్టణం తిప్పాపూర్‌లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, అత్యవసర విభాగం, డీఈఐసీ (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్)తో పాటు ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి రోజూ వచ్చే రోగుల సంఖ్య, అత్యవసర సేవల నిర్వహణ, ప్రసూతి విభాగంలో జరుగుతున్న డెలివరీల వివరాలపై వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ మహిళలకు మెరుగైన ప్రసూతి సేవలు కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆడియోమెట్రిక్ మెషిన్‌తో పాటు ఇతర వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. రవీందర్, సివిల్ సర్జన్ డా. పెంచలయ్య తదితర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

- వాహనాలను బాధ్యతతో నడపాలి – ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే



**వేద న్యూస్, వేములవాడ:**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలో ఆటోలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తిప్పాపూర్‌లో జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే హాజరై ప్రారంభించారు. ట్రాఫిక్ సిగ్నల్ రంగుల బెలూన్లు, శాంతి కపోతాలను ఎగురవేసి ర్యాలీని ప్రారంభించారు. వాహనాలకు రోడ్డు భద్రత స్టికర్లు అతికించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ లేకుండా పెట్రోల్ పోయకూడదని పెట్రోల్ బంక్ యజమానులను కోరారు. శివరాత్రి సందర్భంగా భక్తులను ఆటో డ్రైవర్లు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని అన్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మొబైల్ చూస్తూ వాహనాలు నడపవద్దని, స్కూల్ ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులను తీసుకువెళ్లవద్దని సూచించారు. ‘నో హెల్మెట్–నో పెట్రోల్’ నిబంధనను జిల్లాలో కఠినంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని మొదటి గంటలో ఆసుపత్రికి తరలించిన వారికి రహవీర్ పథకం కింద రూ.25 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. ఎస్పీ మహేష్ బీ గితే మాట్లాడుతూ.. అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకువెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాభాయి, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవీఐ వంశీధర్, ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులను తక్షణమే రక్షించాలి

- పిల్లల చేతుల్లో పనిముట్లు కాదు.. పుస్తకాలు ఉండాలి
- జిల్లాలో సమర్థవంతంగా ఆపరేషన్ స్మైల్
- అదనపు ఎస్పీ మహేందర్

**వేద న్యూస్, మెదక్:**




పిల్లల చేతిలో పనిముట్లు కాదు.. పుస్తకాలు ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని మెదక్ జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హోటళ్లు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, వ్యాపార సముదాయాల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి తక్షణమే రక్షించాలని అధికారులకు ఆదేశించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జనవరి 1 నుంచి ఇప్పటివరకు జిల్లాలో 49 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు అప్పగించగా, 12 మందిని సంరక్షణ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. ఈ అంశానికి సంబంధించి మొత్తం 41 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. పని చేస్తూ చదువు మానేసిన నలుగురు బాలలను తిరిగి పాఠశాలలో చేర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. బాల కార్మికుల సమాచారం తెలిసిన వెంటనే అధికారులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, లేబర్ అధికారులు, ఎన్‌జీవోలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**వేద న్యూస్, మడికొండ:**

కాజీపేట పట్టణం మడికొండ చౌరస్తా వద్ద జాతీయ రహదారి163పై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. సుమారు 40 ఏళ్ల వయస్సు గల వ్యక్తి కాజీపేట నుంచి మడికొండ వైపు ఆటోలో ప్రయాణిస్తూ అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న లారీ అతని తలపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అధిక రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉందని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వేద న్యూస్

శుక్రవారం జనవరి 23, 2026

# పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఇక ఫిర్యాదు చేయొచ్చు

- ఇంటివద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేయొచ్చు
- బాధితుల గౌరవానికి రక్షణగా కొత్త విధానం
- మెదక్ ఎస్పీ డీవీ శ్రీనివాస రావు
- దేశంలోనే తొలిసారిగా అమలులోకి..



**వేద న్యూస్, మెదక్:**

మహిళలు, బాలికలు, పిల్లలు మరియు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనయ్యే బాధితులు ఇకపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంటివద్ద నుంచే ఫిర్యాదు చేయవచ్చని మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితుల గౌరవం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన కొత్త విధానాన్ని మెదక్ జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బాలికలు, మహిళలు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలకు వెళ్లే సమయంలో వేధింపులకు గురవుతున్న అనేక ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని, భయం కారణంగా చాలా మంది బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయలేకపోతున్నారని తెలిపారు. ఇలాంటి వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ప్రత్యేక సందర్భాల్లో పోలీసులే బాధితుల ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేస్తారని వివరించారు. బీఎన్ఎస్ఎస్ నిబంధనల ప్రకారం నేర సమాచారం అందిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ సహా ఏ రూపంలోనైనా కేసు నమోదు చేయాల్సి ఉంటుందని, బాధితుల గౌరవానికి భంగం కలగకుండా సేవలు అందించడమే ఈ విధాన ప్రధాన లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ విధానం దేశంలోనే తొలిసారిగా అమలులోకి వస్తోందని, దీని ద్వారా బాధితులకు పెద్ద ఉపశమనం లభిస్తుందని అన్నారు. మహిళలు, పిల్లలపై నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, శారీరక దాడులు, ర్యాగింగ్, బాల్య వివాహాల నిషేధ చట్టం కేసులు వంటి ప్రత్యేక నేరాల్లో ఈ ఎస్‌ఓపీ అమలు చేస్తామని తెలిపారు. బాధితులు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే వెంటనే స్పందించి, పోలీసులే ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కాపీని బాధితులకు అందజేస్తారని చెప్పారు. మెదక్ జిల్లాలో ఈ విధానం పూర్తిస్థాయిలో అమలులో ఉందని, ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# నిర్భయంగా అవినీతిపై ప్రశ్నిస్తున్న వేద న్యూస్

- బీసీ యువజన సంఘం కమలాపూర్ మండల అధ్యక్షుడు బిక్షపతి
- వేద న్యూస్ -2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**వేద న్యూస్, కమలాపూర్:**



వేద న్యూస్ ప్రజా సమస్యలపై నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నదని, నిజాయితీగా నిజాన్ని వెలికితీస్తూ అవినీతిపై ప్రశ్నిస్తున్న వేద న్యూస్ సమాజంలో మంచి పేరు సంపాదించుకుందని బీసీ యువజన సంఘం కమలాపూర్ మండల అధ్యక్షుడు గంధసిరి బిక్షపతి అన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో వేద న్యూస్ తెలుగు దినపత్రిక-2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ప్రజల కోసం మరింత శక్తివంతంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మౌటం కుమారస్వామి, బండి రాజు, తాళ్లపల్లి ప్రశాంత్, బండి దినేష్, ఎడ్ల నాగరాజు, మౌటం అనిల్ కుమార్, తుమ్మ రఘుపతి, మౌటం సచిన్, వైనాల సాంబయ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామిని సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న- అరుణ్ కుమార్

**వేద న్యూస్, వీర్నపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న పనులను గురువారం స్థానిక సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న-అరుణ్ కుమార్ ప్రారంభించారు. ఉపాధి హామీ కూలితో కొబ్బరికాయ కొట్టించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి దోహదపడే విధంగా ఉపాధి హామీ పథకంలోని పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కూలీలు పని దినాలు నష్టపోకుండా ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. గతంతో పోలిస్తే ప్రభుత్వం కూలి రేట్లను పెంచిందని, ఈ పథకం గ్రామీణ పేదలకు ఎంతో మేలు చేస్తోందని పేర్కొన్నారు. అడవి ప్రాంతాల్లో నీళ్ల నిల్వ ఉండేలా చిన్నపాటి చెక్‌డ్యాముల నిర్మాణానికి అధి



కారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. అలాగే ఉపాధి హామీ పథకంలో లభ్యమయ్యే వివిధ పనులను వినియోగించుకోవడానికి గ్రామస్తులు అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, ఏఎంసీ చైర్మన్ రాము నాయక్, వైస్ చైర్మన్ లక్ష్మణ్, వార్డు సభ్యులు భగవంతము, లావణ్య, రోజానవీన్, సురేష్, గోరె మీయా, లక్ష్మీనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులకు భూమి పూజ

- ఓరియంట్ సిమెంట్ - అదాని ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో పనులు

**వేద న్యూస్, కాసిపేట:**



ఓరియంట్ సిమెంట్ దేవాపూర్, అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాసిపేట మండలం దేవాపూర్ గ్రామంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినులు భోజనం చేయడానికి అనువుగా డైనింగ్ హాలు నిర్మించేందుకు అదాని ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో ఈ పనులు చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల అభ్యర్థన మేరకు నిర్మించనున్న ఈ డైనింగ్ హాలు ద్వారా విద్యార్థినులు నేలపై కూర్చొని భోజనం చేయాల్సిన అవసరం లేకుండా, బెంచీలు ఏర్పాటు చేసి టైల్స్‌తో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో భోజనం చేసే అవకాశం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా గట్రాపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, పాఠశాల ముందు భాగంలో ఫ్లోరింగ్, మరమ్మతులు, పెయింటింగ్ పనుల కోసం కూడా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్ని అభివృద్ధి పనులను అదాని ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ గ్రామ సర్పంచ్ సిడం రాందాస్, గట్రాపల్లి సర్పంచ్ ఆత్రం గంగుబాయి, ఓరియంట్ సిమెంట్ హెచ్.ఆర్ హెడ్ నరేంద్ర జాన్వే, లైజనింగ్ ఆఫీసర్ కారుకూరి తిరుపతి, ఓరియంట్ అధికారులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలి

- నిరుద్యోగులను మోసం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- విద్యార్థి సంఘాల ధర్నా

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**




నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్, ఎస్-ఎస్యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ రెండో గేట్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. యూనివర్సిటీ గ్రంథాల యం నుంచి సెకండ్ గేట్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్, ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాథ్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు నిరుద్యోగులకు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలు ఇవ్వడం లేదని విమర్శించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగులపై పోలీస్ చర్యలు అన్యాయమని పేర్కొన్నారు. కొత్త నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని, లేకపోతే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు అడ్డా రాజేష్, రాయరాల నరసింహ, చల్ల శ్రీకాంత్, ఉదయ్, సాయి, చంటి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

- నీటి ఇబ్బందులు ముందుగానే గుర్తించి పరిష్కరించాలి
- సీఎం కప్ పోటీలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**



రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి హౌసింగ్, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో నీటి సరఫరా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి నెల 1, 11, 21 తేదీల్లో ట్యాంకులను శుభ్రం చేయాలని, నీటి ఇబ్బందులు ముందుగానే గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. వేసవి రాకముందే పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థాయిలో ఈ నెల 17 నుంచి 22 వరకు, మండల స్థాయిలో 28 నుంచి 31 వరకు, అసెంబ్లీ స్థాయిలో ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 9 నుంచి 12 వరకు పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ నెలాఖరుకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్లలో నిర్వహించే ఎస్సీ స్టడీ సర్కిల్ ఐదు నెలల ఫౌండేషన్ కోర్సుకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ అభ్యర్థులు ఈ నెల 30 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీవైఎస్ఓ రాందాస్, మిషన్ భగీరథ, హౌసింగ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బొడ్రాయి గ్రామానికి కాపలా దేవత

- రంగశాయిపేటలో ఘనంగా బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు
- ఆర్ వైఎఫ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహణ



**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్ వై ఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల వేడుకలలో భాగంగా మొదటిరోజు గురువారం భక్తి శ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు, హోమాలు నిర్వహించగా, గ్రామ ప్రజలు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాగి బిందలతో తమ ఇంటినుండి నీరు తెచ్చి బొడ్రాయి విగ్రహాలకు జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించారు. వేడుకల సందర్భంగా నిర్వాహకులు బొడ్రాయి ప్రాంతం మొత్తం పందిళ్ళలతో సుందరంగా అలంకరించారు. గ్రామ వేద పండితులు వెలిదే నరసింహ మూర్తి, ప్రభాకర్ శర్మ, భార్గవ్ శర్మ, ప్రదీప్ శాస్త్రి ల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. గ్రామంలో శాంతి, సమృద్ధి, సుఖసంతోషాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం ఆర్ వై ఎఫ్ బాధ్యులు మాట్లాడుతూ బొడ్రాయి గ్రామానికి కాపలాదేవతగా భావిస్తారని, ప్రతి ఏటా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు శెంకేశి శంకర్ రావు, బిజెపి మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి అర్జున్, బక్కి రంజిత్, ఆరె కార్తిక్, లయన్ శేర్ల అనిల్ కుమార్, డా. సాంబమూర్తి, డా. చంద్రశేఖర్ ఆర్య రాజేశ్వరి, చందా మనోహర్, దామరకొండ కరుణాకర్, మంతెన సునీత, కర్నె రవీందర్, ఆర్ వై ఎఫ్ బాధ్యులు మరియు అధిక సంఖ్యలో యువకులు, మహిళలు, పిల్లలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# వరంగల్ జోన్ డీసీగా సునీత బాధ్యతల స్వీకరణ

- శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది
- దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తారని ఆశాభావం

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**



వరంగల్ దేవాదాయ-ధర్మదాయ శాఖలో కీలక పరిపాలనా పరిణామం చోటు చేసుకుంది. దేవాదాయ, ధర్మదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం వరంగల్‌లో సహాయ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్. సునీత గురువారం ఎండోమెంట్ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ కార్యాలయం నుంచి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు వరంగల్ జోన్ పరిధిలోని దేవాలయాలు, మఠాలు, ధర్మాదాయ సంస్థలకు సంబంధించిన పరిపాలనా, ఆర్థిక మరియు అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ డిప్యూటీ కమీషనర్ హోదాలో పర్యవేక్షించనున్నారు. ఈ సందర్భంగా శాఖలోని అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, సహాయ కమిషనర్‌గా సమర్థవంతమైన పనితీరుతో గుర్తింపు పొందిన సునీత నియామకం వల్ల వరంగల్ జోన్‌లో పరిపాలనా వ్యవహారాలు మరింత పటిష్టంగా కొనసాగుతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దేవాదాయ-ధర్మదాయ శాఖ పరిధిలోని సమస్యల పరిష్కారం, సిబ్బంది సంక్షేమం, దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

- ఆరోగ్యంపై వైద్యుల సూచనలు



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

బాల బాలికలు పుష్టికరమైన ఆహారం తీసుకొని, పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఎదగగలుగుతారని జాతీయ బాలల ఆరోగ్య కార్యక్రమం వైద్యులు డాక్టర్ రవీందర్, డాక్టర్ సంధ్యారాణి అన్నారు. ఊరుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం పిల్లల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల బాలికలకు వేరువేరుగా వైద్య పరీక్షలు చేసి, వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. వైద్యులు మాట్లాడుతూ, పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను దూరంగా ఉంచవచ్చని తెలిపారు. కౌమర దశలో వచ్చే స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యాధులకు కూడా ఉచితంగా చికిత్సలు అందిస్తామని, అవసరమైతే పిల్లలను ఆసుపత్రికి తరలిస్తామని పేర్కొన్నారు. పిల్లల్లో కనిపించే తెల్ల మచ్చలు, గుండె సంబంధిత లోపాలు, మాటలో అస్పష్టత, చెవి సమస్యలు, బాలికలకు రుతు సంబంధిత ఇబ్బందులు వంటి అంశాలను అడిగి తెలుసుకుని, అవసరమైన మందులు పంపిణీ చేశారు. సమ్మక్క–సారలమ్మ జాతర నేపథ్యంలో బెల్లంతో తయారైన తినుబండారాలు తీసుకోవాలని, అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు బోసు బాబు, కవిత, ఉపాధ్యాయులు డాక్టర్ గణపతి, అక్కపల్లి శ్రీనివాస్, డాక్టర్ వంగల జగన్, రాజేంద్రప్రసాద్, విజయప్రభ, వసుంధర దేవి, స్వరూపరాణి, సౌజన్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో చొప్పదండి వెనుకబాటు

- ఎమ్మెల్యే మేడిపల్లి చొరవతో వేగంగా పట్టణ అభివృద్ధి
- కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి



**వేద న్యూస్, చొప్పదండి:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చొప్పదండి పట్టణం అన్నిరంగాల్లో వెనకబాటుకు గురైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి విమర్శించారు. చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మేజర్ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారినా అభివృద్ధి మాత్రం జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతో పట్టణ అభివృద్ధి వేగంగా జరుగుతోందని చెప్పారు. సెంట్రల్ లైటింగ్, 100 పడకల ఆసుపత్రి పనులు 90 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, హైమాస్ లైట్లు, కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూం ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చొప్పదండి పట్టణంలోని అన్ని 14 వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం నీరజ భూమ్ రెడ్డి, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించాలి

- ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలి
- జిల్లా ఎస్పీ మహేష్ బీ. గితే
- ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ



**వేద న్యూస్, ముస్తాబాద్:**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పిస్తూ సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బీ. గితే ఐపీఎస్ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, సీజ్ చేసిన వాహనాలు, రికార్డులు, భౌగోళిక మ్యాప్, క్రైం హాట్‌స్పాట్ల వివరాలను పరిశీలించి, పెండింగ్ కేసులు, కోర్టు కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విలేజ్ పోలీస్ అధికారి (వీపీఓ) వ్యవస్థను పకడ్బందీగా అమలు చేసి గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ మద్యపానం, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రతను కాపాడాలని, ఫైళ్లను క్రమబద్ధంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ మొగిలి, ఎస్ఐ గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన హంగులతో సిద్ధమైన ప్రీ ప్రైమరీ స్కూల్

- ఆకట్టుకున్న రంగుల చిత్రాలు, పెయింటింగ్స్
- సందర్శించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలోని ప్రీ ప్రైమరీ స్కూల్ ను నూతన హంగులతో సిద్ధం చేశారు. చిన్నారులకు పాఠ్యాంశాలపై అవగాహన కలిగేలా రంగురంగుల చిత్రాలు, పెయింటింగ్లు, ఫర్నిచర్ ఏర్పాటు చేయగా, అవి పిల్లలను ఆకట్టుకుంటున్నాయి. గురువారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఈ విద్యాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి, వారు నేర్చుకుంటున్న అంశాలపై ఆరా తీశారు. నూతన సదుపాయాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అదే ఆవరణలోని ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సైన్స్‌కు సంబంధించిన ప్రశ్నలు వేసి వారి ప్రతిభను పరిశీలించారు. వార్షిక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వినోద్ కుమార్, తహసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీఓ శ్రీధర్, డీఈఓ కార్యాలయ అధికారి శైలజ, సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చండీ యాగం



**వేద న్యూస్, చొప్పదండి రామడుగు:**

సృష్టికి, స్థితి, లయలకు మూలం అమ్మవారేనని వేద పండితులు తెలిపారు. చొప్పదండి మండలం వెదిర గ్రామంలో గురువారం గ్రామస్తుల ఆధ్వర్యంలో చండి యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ.. లోక కల్యాణార్థం అమ్మవారిని వివిధ రూపాల్లో ఆరాధిస్తారని, అందులో చండి మాత ఒక ముఖ్య స్వరూపమని వివరించారు. పాడి పంటలు పండాలని, సిరి సంపదలతో ప్రతి ఇల్లు సుభిక్షంగా ఉండాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. హోమ గుండం ముందు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి, దంపతులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ధూప, దీప నైవేద్య ప్రొసీడింగ్ కాపీ అందజేత



**వేద న్యూస్, చిన్న చింతకుంట:**

కురుమూర్తి స్వామి దేవస్థానంలో పూజారి, అర్చకులు ఎన్. వెంకటరంగయ్యకు గూడూరు గ్రామంలోని శ్రీ అంజనేయ స్వామి దేవాలయంలో ధూప, దీప నైవేద్యం నిర్వహించేందుకు సంబంధించిన ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీని గురువారం అందజేశారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు, గోశాల ఎదుట ఈ ప్రొసీడింగ్ కాపీని దేవస్థానం పాలకమండలి చైర్మన్ జి. గోవర్ధన్ రెడ్డి వెంకటరంగయ్యకు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భారతమ్మ, భాస్కరాచార్యులు, కమలాకర్, చక్రవర్ధన్ రెడ్డి, వన్నాడ గోపాల్, నాగరాజ్, ముఖ్య అర్చకులు వెంకటయ్య, ఇతర అర్చకులు పాల్గొన్నారు.


# కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు



**వేద న్యూస్, చిన్న చింతకుంట:**

తెలంగాణలో రెండవ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం హుండీ లెక్కింపులో రూ. 14,40,520 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. చిన్న చింతకుంట మండల పరిధిలోని అమ్మాపురం గ్రామం సమీపంలోని శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపును కార్య నిర్వహణాధికారి మదినేశ్వర్ రెడ్డి, దేవదాయ శాఖ పరిశీలకులు శ్రీనివాస్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ జి. గోవర్ధన్ రెడ్డి సమక్షంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కమలాకర్, భాస్కరాచారి, గోపాల్, భారతమ్మ, నాగరాజు, చక్రవర్ధన్ రెడ్డి, అర్చకులు వెంకటయ్య, సత్యనారాయణ, అనంత విజయ్, లక్ష్మీనరసింహ చార్యులు, గ్రామ పెద్దలు వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ గోశాలకు ఐదు గోవుల తరలింపు



**వేద న్యూస్, చిన్న చింతకుంట:**

చిన్న చింతకుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన కురుమూర్తి స్వామి దేవస్థానానికి భక్తులు మొక్కుబడిగా సమర్పించిన 5 గోవులను శ్రీ లక్ష్మీ గోశాల, చిన్న ధర్పల్లి గ్రామం (హన్వాడ మండలం)కు గురువారం తరలించినట్లు దేవస్థానం పాలకమండలి చైర్మన్ జి. గోవర్ధన్ రెడ్డి తెలిపారు. భక్తులు సమర్పించిన గోవులను సంరక్షణ కోసం గోశాలకు పంపించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని పాలకమండలి సభ్యుల సమక్షంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.

# దుబ్బగూడెం శివారులో చిరుత పులి సంచారం

- భయందోళనలో గ్రామస్తులు



**వేద న్యూస్, కాసిపేట:**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామ శివారులో చిరుత పులి సంచారం వెలుగులోకి రావడంతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. పంట పొలాల ప్రాంతంలో చిరుత పులి సంచరించినట్టు సమాచారం అందడంతో బెల్లంపల్లి డివిజన్ ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. చిరుత పులికి సంబంధించిన పాదముద్రలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. రైతులు ఉదయం, రాత్రి వేళల్లో ఒంటరిగా పొలాలకు వెళ్లవద్దని, చిన్నపిల్లలు, పశువుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ సూచించింది. చిరుత కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణకు కరపత్రాల ఆవిష్కరణ



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందిస్తున్న ఉచిత శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వీసీ ఛాంబర్‌లో ఎస్సీ స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఐదు నెలల పాటు ఆర్‌ఆర్‌బీ, బ్యాంకింగ్, ఎస్ఎస్‌సీ తదితర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తామని తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 30 వరకు ఆన్లైన్‌లో స్వీకరిస్తామని, ఫిబ్రవరి 8న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు.

# వేద న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో గురువారం వేద న్యూస్ దినపత్రిక–2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఎమ్మార్వో ఎండీ ఫారూఖ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. వేద న్యూస్ దినపత్రిక సమాజంలో జరుగుతున్న సమస్యలను వెలికితీస్తూ, నిజాలను నిర్భయంగా ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా బాధ్యతాయుతమైన జర్నలిజం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శశి, ఆర్ఐ సంతోష్, వేద న్యూస్ జిల్లా స్టాపర్ పైడి రాజు, గుండ రవీందర్, నిజం రిపోర్టర్ కాసు పాక కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూమి ఆన్లైన్ చేయిస్తానని..

- దబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తి
- కేసు నమోదు.. నిందితుడి అరెస్ట్



**వేద న్యూస్, తంగళ్ళపల్లి:**

అసైన్డ్ భూమిని ఆన్లైన్ చేయిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తంగళ్ళపల్లి ఎస్ఐ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలపల్లి గ్రామానికి చెందిన పురుషాని నాగరాజు తంగళ్ళపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో సుంకరిగా పనిచేస్తున్నానని నమ్మించి, సిరిసిల్లకు చెందిన నడిగట్ల శ్రీనివాస్ నుంచి 2022 సంవత్సరంలో రూ.3 లక్షల 72 వేల రూపాయలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భూమి ఆన్లైన్ చేయకుండా, డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా బాధితుడిని బెదిరించడంతో శ్రీనివాస్ తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇదే వ్యక్తి ద్వారా ఇంకా ఎవరైనా మోసపోయి ఉంటే తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# బొడ్మట్‌పల్లిలో గోమాతకు అంత్యక్రియలు



**వేద న్యూస్, టేక్మాల్:**

మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి గ్రామంలో గురువారం గోమాతకు సంప్రదాయబద్ధంగా అంత్య క్రియలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయానికి భక్తులు మొక్కుగా విడిచిన ఆవుల్లో ఒకటి లేగదూడకు జన్మనిచ్చింది. ఆ దూడ అనారోగ్యంతో మృతి చెందడం తో ఆలయ కమిటీ చైర్మన్ బస్వరాజ్ ఆధ్వర్యంలో భజన గీతాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అంత్యక్రియలు చేశారు. హిందూ సంప్రదాయంలో గోమాతను దేవతగా భావించి, గౌరవంగా సాగనంపడం ఇక్కడి సంస్కృతికి ప్రతీకగా నిలిచిందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షులు వినోద్ పాటిల్, గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్, ఉప సర్పంచ్ మాధవి, వార్డు సభ్యులు శ్రీశైలం, లక్ష్మి, రవిశంకర్, సంఘ నాయకులు ఈశ్వరప్ప, గణేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యకు సత్వర పరిష్కారం



**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని సమ్మక్క-సారలమ్మ ఆలయం వద్ద గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న విద్యుత్ న్యూట్రల్ సమస్యకు సర్పంచ్ మామిడి రాజు చొరవతో పరిష్కారం లభించింది. ఆ ప్రాంతంలో సరైన విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ రాజు, వెంటనే మండల సెస్ ఏఈ నగేష్ కుమార్‌తో సంప్రదించి న్యూట్రల్ వైర్ లైన్ ఏర్పాటు చేయించారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా కొనసాగుతోంది. విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించిన సర్పంచ్ రాజుకు సమ్మక్కసారలమ్మ ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ లైన్‌మెన్ ఎల్లయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్ పంపిణీ



**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫాంలు, షూస్, అబాకస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ రడం లక్ష్మి (ప్రవీణ్), సర్పంచ్ నవీన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఉప సర్పంచ్‌లు ఓరుపుల లక్ష్మణ్, అనగోని అవినాష్, వార్డు సభ్యులు పత్రీ అంజయ్య, ముద్దాల అజయ్, మంద అనిల్, మంద రాజు, ఓరుపుల చంద్రయ్య, ఎద్దు భూమయ్య, చిగుర్ల అనిల్, రడం విజయ్, ఓరుపుల వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యం

- 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పంతాటి రవీందర్



**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీ 7వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పంతాటి రవీందర్ ఎన్నికల బరిలో నిలవడం రాజకీయ వర్గాలతో పాటు వార్డు ప్రజల్లోనూ విస్తృత చర్చకు దారితీస్తోంది. పంతాటి రవీందర్ మాట్లాడుతూ.. ప్రజా సేవే తన లక్ష్యం అని చెప్పారు . సీనియర్ జర్నలిస్టుగా అనేక సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయంతో పని చేస్తూ, ప్రభుత్వపరంగా గానీ రాజకీయపరంగా గానీ ఎటు వంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రజల గొంతుకగా నిలిచానని తెలిపారు. రాజకీయ నేపథ్యం ఉన్నప్పటి కీ పదవుల కోసం కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను ఎన్నికల బరిలోకి దిగినట్లు స్పష్టం చేశారు. 7వ వార్డు ప్రజలు తనను బిడ్డగా, అన్నగా, తమ్ముడిగా భావించి ఒక్క అవకాశం కల్పిస్తే, నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలే తన అజెండా అని, తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యం, వీధి దీపాలు, పేదల సంక్షేమం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి రాజీపడకుండా పని చేస్తానని తెలిపారు. స్వార్థ రాజకీయాలు, కుటిల రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటూ, పార్టీలకు అతీతంగా వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని పంతాటి రవీందర్ స్పష్టం చేశారు. ప్రజల నమ్మకమే తన బలం అని, ప్రజల ఆశీర్వాదమే తన విజయం అని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో ముందుండి, అవసరమైన చోట అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి పనులు చేయించడంలో వెనుకాడబోనని ధీమా వ్యక్తం చేశారు. మెరుగైన సమాజ నిర్మాణమే తన జీవిత లక్ష్యమని, మహిళలు, యువత, వృద్ధులు, పేదలు అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తానని తెలిపారు. “మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే, మీ సేవకుడిగా మీ మధ్యనే ఉంటూ 7వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాను” అని పంతాటి రవీందర్ ప్రజలను కోరారు.

# సమాజ మార్పును శాస్త్రీయంగా వివరించేదే మార్క్సిజం

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**




సమాజ పరిణామ క్రమాన్ని శాస్త్రీయంగా అంచనా వేసిన ఏకైక సిద్ధాంతం మార్క్సిజమేనని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఆర్థిక అసమానతలు పెరగడానికి పెట్టుబడి దారి పాలకుల విధానాలే కారణమని అందుకు దోపిడీకి గురయ్యే శ్రామికులంతా ఐక్యంగా ప్రజా పోరాటాలను నిర్మించడమే ప్రత్యామ్నాయమని తెలిపారు. గురువారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) రాష్ట్రస్థాయి సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతులు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ వంగల రాగసుధ అధ్యక్షతన గిర్ని బావిలోని జి.ఆర్. బి కన్వెన్షన్ హాల్ లో ప్రారంభం అయ్యాయి. అంతకుముందు పార్టీ జెండాను పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం శిక్షణా తరగతులను ప్రారంభిస్తూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ దేశంలో కుల మత ప్రాంత ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని కొద్ది మంది దగ్గర అంతులేని సంపద పోగుపడుతున్నదని శ్రామికులు ఎంత శ్రమించినా కనీస అవసరాలు తీరడం లేదని ఈ క్రమంలో దోపిడి పెరిగి ప్రజల మౌలిక సదుపాయాలు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ రాజకీయాలను చేస్తూ తాత్కాలిక ప్రలోభాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక పెట్టుబడిదారులతో కలిసి దోచుకు తింటున్నారని ఇలాంటి పరిస్థితులను మార్క్స్ ముందే అంచనా వేసి మార్క్సిజాన్ని రాసి సమాజానికి దిక్సూచిగా నిలిచాడని ఆయన చెప్పిన విధంగా పెట్టుబడిదారీ సమాజం తన గొయ్యిని తానే తవ్వుకుంటుందని అన్నట్లుగానే శ్రమ దోపిడీతో సంపదను పెంచుకుంటూ కష్టజీవుల కనీస అవసరాలు తీర్చకుండా నిరుద్యోగం దారిద్యం ఆకలి చావులు ఆత్మహత్యలు పెంచి పోషిస్తున్నారని ఈ క్రమంలో ప్రజా ఉద్యమాలు బలపడకుండా అస్తిత్వ ఉద్యమాలను ప్రోత్సహిస్తూ నిర్బంధం ప్రయోగిస్తూ అధికార పబ్బం గడుపుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో సమాజ పరిణామ క్రమాన్ని సరైన పద్ధతుల్లో అవగాహన చేసుకుని వర్గ సామాజిక ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

# సునీల్ రావును ప్రజలు ఓడించడం ఖాయం



- వందల కోట్లు అక్రమంగా సంపాదించారు
- అవినీతి అనకొండ అని డివిజన్ ప్రజలే ఛీ కొడుతున్నారు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
- 150మందితో కాంగ్రెస్లో చేరిన రాజన్న గౌడ్

**వేద న్యూస్, కరీంనగర్:**

కరీంనగర్ 42వ డివిజన్‌లో మాజీ మేయర్ సునీల్ రావును ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. గురువారం కొత్తపెల్లిలోని తన ప్రజా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 42వ డివిజన్‌కు చెందిన పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ జిల్లా అధికారి డాక్టర్ పంజాల రాజన్న గౌడ్ 150 మంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజన్న గౌడ్‌కు వెలిచాల రాజేందర్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ.. డాక్టర్ రాజన్న గౌడ్ నీతికి, నిజాయితీకి మారుపేరని ప్రశంసించారు. దాదాపు 40 సంవత్సరాల పాటు ప్రభుత్వాధికారిగా ప్రజలకు సేవలందించారని తెలిపారు. 42వ డివిజన్‌లో అవినీతికి, నిజాయితీకి మధ్య పోటీ జరుగుతోందని, ప్రజలు రాజన్న గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. డాక్టర్ రాజన్న గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని, వెలిచాల రాజేందర్ రావు మార్గదర్శకంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తానని తెలిపారు. 42వ డివిజన్ ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆకుల నరసన్న, మల్లేశం, మల్లికార్జున, భూమా గౌడ్, గుడూరి మురళి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

గీసుకొండ మండలంలోని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న విలేకరులందరికి, వారి మండలాల్లో, కేంద్రాల్లో అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా, ఇంటి స్థలాలు కేటాయించాలనిమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మరియు ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ మెంబర్ వరంగల్ జిల్లా నమిండ్ల చిన్నస్వామి అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో, మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, ప్రభుత్వ కార్యక్రమాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రజలకు ప్రజల సమస్యలను, ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు చేరవేస్తూ నిబద్ధతతో పనిచేస్తూ నిరంతరం వార్తలను అందిస్తున్న పత్రిక విలేకరులందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గీసుకొండ మండలంలో వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి వారికి అక్రిడేషన్ కార్డులు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి స్థానిక శాసనసభ్యులు, మండల ఎమ్మార్వోలు చొరవ చూపాలని విలేకరులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



- దళిత రత్న చిన్న స్వామి

# బీఆర్ఎస్ ఎన్నికల డ్రామాలు ఆపాలి

- గత పదేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పాలి
- ఎమ్మెల్యే కేఆర్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు
- అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- యువజన కాంగ్రెస్ నేత కుల్లా యాకాంతం సవాల్

**వేద న్యూస్, వర్ధన్నపేట:**

మున్సిపల్ ఎన్నికలు దగ్గరపడగానే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, మండల ఉపాధ్యక్షుడు కుల్లా యాకాంతం విమర్శించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధిపై బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై చేసిన వ్యాఖ్యలకు ఆయన తీవ్రంగా స్పందించారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఏ కార్యాలయాలు, వసతి గృహాలు నిర్మించారో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. ప్రభుత్వ భూములు ఉన్నా కనీసం కార్యాలయాలు నిర్మించని పాలన అందించిన వారు నేడు అభివృద్ధి పేరుతో మాట్లాడటం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్తశుద్ధితో అభివృద్ధి పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం విషయంలో చిత్త శుద్ధితో ఉన్నామని, గత పదేళ్ల పాలనలో ఏం అభివృద్ధి చేశారని మున్సిపాలిటీ ఎన్నికలకు వస్తున్నారని విమర్శఇంచారు. ముఖ్యంగా సామాన్యులకు పక్కా ఇండ్లు మంజూరు చేయడం, వర్ధన్నపేట అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. బీఆర్ఎస్ నాయకులు నిజంగా అభివృద్ధిపై నమ్మకం ఉంటే, గత 10 ఏళ్ల వారి పాలన, కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ చర్చకు రావాలని యాకాంతం సవాల్ విసిరారు. ఆధారాలతో మాట్లాడే ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని అన్నారు. మండల లీడర్లు కూడా స్పందించని స్థాయి మీదని, ఓ ఎమ్మెల్యే కి సవాల్ విసిరెంత కాదని ఎద్దేవా చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వర్ధన్నపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ప్రజలు ఘన విజయం కానుకగా ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# క్యాప్రి గోల్డ్ లోన్ బ్రాంచ్ ప్రారంభం

**వేద న్యూస్, జమ్మికుంట:**

- బంగారు నగలపై రుణాలు



అతి తక్కువ వడ్డీ రేట్లతో బంగారు నగలపై 95 శాతం రుణాన్ని అందజేయనున్నట్లు క్యాప్రి గోల్డ్ లోన్స్ ప్రైవేట్ లిమిటేట్ వారు తెలిపారు. గురువారం “క్యాప్రి“ జమ్మికుంట బ్రాంచిని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. “క్యాప్రి“ జమ్మికుంట బ్రాంచి పోతుల సోనియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వేద పండితులు పూజలు చేశారు. బ్రాంచిలో సేవలను బ్రాంచ్ మేనేజర్ సోనియా అందుబాటులోకి తెచ్చారు. నూతన ఖాతాలను తెరిచారు. ఆమె వెంట సహాయ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ , ఉద్యోగులు, సిబ్బంది, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073